www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 03 | జనవరి | 2025
పేజీలు 8

## ప్రజాహితమే ప్రధాన లక్ష్యం కావాలి

- ప్రజాపక్షం క్యాలెండర్‌లో ఎంఎల్‌ఏ కూనంనేని



2 లో

# సారూ.. యాది చేసుకోండి



(ఫైల్)

- అసంపూర్తిగా గత ఇందిరమ్మ ఇండ్లు
- ఇప్పుడు లబ్దిదారులుగా చేర్చాలని పేదల పేడుకోలు
- పూర్తికావస్తున్న ప్రస్తుత ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వే

**ప్రజాపక్షం/ఖమ్మం :** అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలను వారి సొంత స్థలాల్లో ఇండ్ల నిర్మాణానికి అవకాశం కల్పించింది. ఇందిరమ్మ ఇండ్ల పేరిట అనుమతులు ఇచ్చి ఇండ్లు ప్రారంభం అయిన తర్వాత దశలవారీగా బిల్లులు చెల్లించింది. 2014 సం. నాటికి రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోయింది.తొలుత పూర్తి నగదు ఇచ్చిన ప్రభుత్వం, ఆ తర్వాత కొంత నగదు, ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, ఇసుక అందించారు. 2014లో బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత సొంత స్థలాల్లో ఇండ్ల నిర్మాణానికి స్వస్తి చెప్పి డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని పథకాన్ని మార్పుచేసింది. డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించి ఆశించిన స్థాయిలో లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం 2006 నుండి 2014 వరకు మూడు దశల్లో ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టింది. మొదటి దశలో రూ.25వేలు ఇచ్చిన ప్రభుత్వం రెండవ దశలో ఒక్కొక్క ఇంటికి రూ.50వేలు ప్రకటించింది. మూడవ దశలో ఎస్‌సి, ఎస్‌టిలకు రూ.1 లక్ష 60 వేలు చొప్పున, ఇతరులకు రూ.70వేలు చొప్పున మంజూరు చేసింది. చాలా మంది లబ్దిదారులు వారుండే పూరిళ్లను తొలగించి ఇండ్ల నిర్మాణం

మిగతా 2లో..

### దేశ సమైక్యత, సామాజిక న్యాయం కోసం
## పోరాడిన ఎబి బర్ధన్

- శ్రమజీవుల విముక్తి కోసం శ్రమించిన మహానేత
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని
- సిపిఐ ఆధ్వర్యంలో బర్ధన్ 9వ వర్ధంతి

2 లో



## సాంప్రదాయ గిరిజన మ్యూజియం

- ఆకర్షించేలా ఏర్పాట్లు -పాతకాలపు ఇల్లు, వెదురు నివాసాలు
- నోరూరించే గిరిజన వంటకాలు -బోట్ షికార్,అబ్బుర పరిచే కళారూపాలు
- ముక్కోటి నాటికి అందుబాటులోకి..



2 లో

### అనుమతులు ఓ చోట..
## నిర్మాణం మరోచోట..!



-తల్లాడలో నిబంధనలకు తిలోదకాలు
-భవన నిర్మాణంపై అధికారుల పర్యవేక్షణ కరువు

2 లో

## నిబద్ధత గల కమ్యూనిస్టు బర్ధన్



-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం
-వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**ప్రజాపక్షం/ఖమ్మం :** తుదిశ్వాసవరకు ఎర్రజెండా నీడలో పేదల అభ్యున్నతికోసం పనిచేసిన బర్ధన్ బిబద్ధత గల కమ్యూనిస్టు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతురావు యువజన విద్యార్థి ఉద్యమం నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శివరకు అంచెలంచలుగా ఎదిగి బర్ధన్ కమ్యూనిస్టు సిద్దాంతాన్ని ఆచరణలో చూపిన మహోన్నతుడని అన్నారు. సిపిఐ జాతీమ మాజీ ప్రధాన కార్యదర్శి సీనియర్ కమ్యూనిస్టు ఎబిబదర్ధన్ సీనియర్ కమ్యూనిస్టు ఎబి బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సిపిఐ కార్యాలయం

మిగతా 2లో..

# సారూ.. యాది చేసుకోండి

**(మొదటిపేజీ తరువాయి)**

మొదలుపెట్టారు. మూడవ దశలో ఇండ్లు మంజూరైన వారిరో దాదాపు 70 శాతం మందికి బిల్లులు చెల్లించలేదు. ఇందులో ఎక్కువ మందికి బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. ఇందులో కొందరు అప్పులు చేసి స్లాబ్‌లు వేసుకోగా, స్థోమత లేని మరికొందరు ఇండ్లను అసంపూర్తిగా వదిలేసి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్వంత స్థలాల్లో ఇండ్ల నిర్మాణ పథకాన్ని ప్రారంభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కూడా ఇందిరమ్మ పేరిట ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రజాపాలనలో భాగంగా ఇందు కోసం గ్రామాల వారీగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రభుత్వం లబ్దిదారులుగా ఉండి ఇండ్లను పూర్తి చేసుకోలేక పోయిన వారిని గుర్తించి వారిని కూడా ప్రస్తుత లబ్ధిదారులగా చేర్చాలని, ఏఏ దశల్లో ఇల్లు ఆగిపోయాయో అక్కడి నుండి నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో ఆమేరకే బిల్లులు చేయించి నిధులు మంజూరు చేయాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మిస్తామని ప్రకటించిన విషయం విధితమే. కానీ దరఖాస్తులు పెద్ద సంఖ్యలో వచ్చాయి. సగటున నియోజవర్గానికి పది హేను వేల నుండి ఇరవై వేల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో నుండి 3500 మంది లబ్దిదారులను ఎంపిక చేయడం అంత సులువైన పనికాదు. నిజమైన లబ్దిదారులను ఎంపిక చేస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ఇక బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన గృహ నిర్మాణశాఖను పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పట్లో ఈ శాఖలో పనిచేసిన ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా విధుల్లోనికి తీసుకోవాలని కోరుతున్నారు.

# సాంప్రదాయ గిరిజన మ్యూజియం








**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన ముఖద్వారమైన భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో పూర్తి గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా సాంప్రదాయ మ్యూజియం సిద్ధమవుతోంది. ఇప్పటికే మట్టిగోడలతో ఇంటిని నిర్మించారు. మరో రెండు, మూడు గిరిజన నివాసాలను అస్సాంకు చెందిన వెదురు బొంగులను తెప్పించి అక్కడి వారిని ఇక్కడికి రప్పించి సిద్ధం చేస్తున్నారు. మరో ప్రక్క పిల్లలకు ఆహ్లాదాన్ని పంచే బోటింగ్, గిరిజన సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు, రుచికరమైన గిరిజన వంటకాలను అందుబాటులోకి తేనున్నారు. ఇవన్నీ ముక్కోటి నాటికి సిద్ధం చేసి భద్రాచలం వచ్చే భక్తులను ఆకర్షించే విధంగా తయారు చేస్తున్నారు. సహజ సిద్ధమైన ప్రకృతి ఒడిలో పర్యాటకులు సేదతీరేలా తీర్చిదిద్దుతున్నారు. ఇందు కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ బి రాహుల్ కేంద్ర పర్యాటక శాఖ సూచనలు, సలహాలతో నిర్మాణాలు చేయిస్తున్నారు.

**నోరూరించే గిరిజన వంటకాలు...**

ఫాస్ట్ ఫుడ్ కల్చర్‌కు అలవాటు పడి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్న తరుణంలో గిరిజనులు పూర్వకాలం ఆచరిస్తున్న ఆహారపు అలవాట్లు అయిన అంబలి, జావ, గటక, గంజితో పాటు రాగి, మొక్కజొన్న, జొన్న, ఉలవ లడ్డూలు, బిస్కెట్లు, కరకొమ్ముల కూర, పచ్చకూర, బొద్ద కూర, చెంచలకూరను వండి అదుబాటులోనికి తేనున్నారు. అంతే కాకుండా నాటుకోడి పులుసు, ఎండుచేపలు, పచ్చి చేపలు, రొయ్యలు, ఎండు చేపల కారం, కర్వేపాకు, కారం, ఉల్వకారం, మునగాకు కారం, బొంగు చికెన్, గుగ్గిళ్ళు, సీజన్ వారిగా దొరికే తునికి,పాల, ఎలగ పండ్లు, ఊసిరికాయలు, రేగిపండ్లు, పరిగిపండ్లు, నక్కెర పండ్లు, సీమ చింతకాయలు, చింతకాయలు అందుబాటులోనికి ఉంచనున్నారు.

**అందుబాటులో గిరిజన సామగ్రి...**

ఇప్పటికే ఉన్న గిరిజన మ్యూజియంలో గిరిజనులు ఉపయోగించే అన్ని రకాల ఆటా, వేడుక, వ్యవసాయ వస్తువులు అందుబాటు ఉన్నాయి. కొమ్ము,డోలు, బాణాలు, బరిసెలు, సొరకాయ బుర్రలు, పాతకాలపు నులక, వెదురు మంచాలు, కుర్చీలు, ఎడ్ల బండి, గొమ్ములు, ఉయాల, చెక్కరోలు, రోకలి, ఇసురుర్రాయి, వంట సామాగ్రి, అడవి, వ్యవసాయ పనిముట్లు, చెక్కబొమ్మలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి. వీటితో పాటు నూతన నిర్మిస్తున్న పూర్వకాలపు ఇండ్లు, పాకలతో అంతా ఆకర్షణీయంగా తయారు చేసి యాత్రికులను ఆకట్టుకుని ఆహ్లాదపరిచే విధంగా సిద్ధం చేస్తున్నారు. ముక్కోటి వచ్చే భక్తులు గిరిజన మ్యూజియాన్ని తలకించి ఆనందించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# దేశ సమైఖ్యత, సామాజిక న్యాయం కోసం పోరాడిన ఎబి బర్దన్

**ప్రజాపక్షం/భద్రాచలం :** దేశ సమైఖ్య త, సామాజిక న్యాయం కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన మరపురాని మహానేత ఏబి బర్ధన్ అని, ఆయన ఆశయాల సాధనకు నేటి తరం నాయకులు, కార్యకర్తలు పునరాంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ, ఏఐటియూసి మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి బర్ధన్ 9వ వర్ధంతిని గురువారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 ఏళ్ల వయస్సులోనే భారతకమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా చేరి అనేక ప్రజా ఉధ్యమాలకు నాయకత్వం వహించారని చెప్పారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అటవీహక్కుల చట్టం, భవన నిర్మాణ కార్మిక చట్టం, సమాచార హక్కు చట్టం ఏబి బర్ధన్ కృషి ఫలితమే అన్నారు. ఆయన శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం పరితపించారని, నాగపూర్‌లో బలమైన ట్రేడ్ యూనియన్ ఉధ్యమం నిర్మించారని, నగర పార్టీ, విదర్భ పార్టీ నిర్మాణంలో చురుకైనపాత్ర పోషిస్తూ రహస్య జీవితం గడిపారని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తనవంతు కృషి చేశారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యునిగా ఏఐటియూసి జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, ఆ సమయంలో విద్యుత్ రంగంలో జాతీయస్థాయిలో బలమైన ఏఐటియూసి యూనియన్ నిర్మించడంతో పాటు విద్యుత్ రంగ ట్రేడ్ యూనియన్‌లు అన్నింటిని కలిపి జాతీయ స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్షణ రంగంలో ఉన్న ట్రేడ్ యూనియన్లను ఐక్యం చేయడంలో ఆయన కృషి చేసి ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని జాతీయస్థాయిలో ముందుకు నడిపించారని తెలిపారు. 16 సం.ల పాటు సిపిఐ ప్రధాన కార్యదర్శి విశేష సేవలు అందించి కమ్యూనిస్టు ఉద్యమ పునరైఖ్యతకు చిత్తశుద్ధితో పనిచేశారని, వామపక్ష నాయకులతో సహృద్భావ సంబంధాలు, సైద్ధాంతిక రాజకీయ చర్చలు సాగించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ విస్తరణకోసం శ్రమజీవుల విముక్తి కోసం నిరంతరం శ్రమించిన బర్ధన్ అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, శ్రీనివాస్, జోసఫ్ పాల్గొన్నారు.

# పాఠశాలలో సోలార్ సిస్టం దొంగల పాలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** పాఠశాలలో నా సొంత ఖర్చులతో సోలార్ సిస్టం అమర్చడం జరిగిందని స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నకరికంటి వెంకటేశ్వరరావు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక అంబేద్కర్ కాలనీ పాఠశాలలో విద్యార్థులు కోతుల బెడతతో ఇబ్బందులు పడుతున్నారని, దీని దృష్టిలో పెట్టుకొని పాఠశాల ప్రహరీ గోడకు ఫినిషింగ్ ఏర్పాటు చేసి సోలార్ సిస్టం మిషన్ అమర్చడం జరిగిందని, దీనిని 31 నైట్ గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుని పోయి ఉంటారని అన్నారు. ఒకటో తారీఖు సెలవు కారణంగా రెండో తారీఖు గురువారం ఉదయాన్నే పాఠశాలకు రాగా సోలార్ మిషన్ లేకపోవడంతో స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. దీనిపై దర్యాప్తు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు.

# ప్రజాహితమే ప్రధాన లక్ష్యం కావాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రజాహితమే ప్రధాన లక్ష్యంగా పత్రికలు పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో 2025 సం. ప్రజాపక్షం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడే మీడియా ప్రభుత్వాని, ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా ముందుండాలని, ప్రజలకు మేలు జరిగేందుకు నిర్భయంగా నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని సూచించారు. పాలకుల దృష్టికి సమస్యలు చేరేవిధంగా కథనాలు ఉండాలని, ఆ దిశగా ముందుకు సాగిన నాడు సమస్యలు పరిష్కరమై నీతివంతమైన పాలన ప్రజలు అందే అవకాశం ఉందన్నారు. ప్రజాపక్షం దినపత్రిక ప్రగతిశీల భావాజాలంతో ప్రజలగొంతుకై పనిచేయడం అభినందనీయమని అన్నారు. నిస్వార్థంగా పనిచేసే పాత్రికేయులకు సమాజంలో మంచిగుర్తింపు లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, ప్రజాపక్షం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పందా సత్యానంద్, కొత్తగూడెం టౌన్, లక్ష్మీ దేవిపల్లి, పాల్వంచ రిపోర్టర్లు రమేష్,చంద్రగిరి ప్రసాద్, జి వీరన్న, పిట్టల సంపత్ తో పాటు గెద్దాడి నగేష్, నెరేళ్ల రమేష్, పల్లపోతు సాయి, గోనె సురేష్, మిర్యాల రాము తదితరులున్నారు.

**భద్రాచలంలో...**



ప్రజాపక్షం దినపత్రిక ప్రజాసమస్యల పరిష్కారానికి మార్గం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. 2025 సం. ప్రజాపక్షం దినపత్రిక క్యాలెండర్‌ను గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో అనేక ప్రజా సమస్యలు ఉంటాయని, పూర్తి అటవీ గ్రామాలు కావడంతో గిరిజనుల జీవన విధానాలు, సంప్రదాయాలు వేరుగా ఉంటాయని చెప్పారు. గోదావరి తీర ప్రాతం కావడంతో ప్రకృతి విపత్తులు తదితర విషయాలు ఈ ప్రాంతంలో చోటు చేసుంటాయని అన్నారు. పత్రికలు వీటిని బాహ్యప్రపంచానికి తెలిసే విధంగా కథనాలు రాస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు దొరికే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ప్రగతిశీల భావాలతో ముందుకు సాగుతున్న ప్రజాపక్షం దినపత్రిక మరింత నూతన ఒరవడితో ప్రజా సమస్యల పరిష్కరనికి వారధి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ పందా సత్యానంద్, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్‌విఎస్ నాయుడు,మహేష్, కొండబాబు, శ్రీను, మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల కమ్యూనిస్టు బర్ధన్

**(మొదటిపేజీ తరువాయి)**

గిరిప్రసాద్ భవన్‌లో బర్ధన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బాగం హేమంతురావు మాట్లాడుతు మతోన్మాదులకు కేంద్రంలో ఉన్న నాగపూర్‌ప్రాంతంలో విద్యార్థిదశలోనే వామపక్ష ఉద్యమంవైపు ఆకర్షితులయ్యారని ముఖ్యంగా శ్రమజీవులు పడుతున్న కష్టాలకు తగిన ఫలితం దక్కాలని ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని ప్రారంబించి బలోపేతం చేశారని అన్నారు.నిరంతరం శ్రమ జీవిగా పేరొందిన బర్ధన్ ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, శాసన సబ్యునిగా పనిచేశారని ఆయన తెలిపారు. బర్ధణ్ నిరంతరం వామపక్ష ఐక్యతను కోరుకునేవారని చివరికంటు కమ్యూనిస్టుల శక్తుల పునరేకీకరణ కోసం ఆయన కృషిచేశారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శిగా పలు రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీని విస్తృత పర్చడానికి బర్ధన్ తీవ్రంగా కృషిచేశారని హేమంతురావు తెలిపారు. పార్టీ శతవసంతాల వేళ బర్ధన్ ఆశయాలకు పునరంకితం కావాలని ఆయన అన్నారు. వామపక్ష శక్తుల ఐక్యత ప్రజా పోరాటాలే బర్ధణ్‌కు సరైన నివాళి అన్నారదు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, ఎస్‌కె జాని మియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సబ్యులు పోటు కళావతి, తాటి వెంకటశ్వర్లు, మేకల శ్రీనివాసరావు, ప్రజాసంఘాల బాద్యులు తాటి నిర్మల, ఇటికాల రామకృష్ణ, మందా వెంకటేశ్వర్లు , పోటు పూర్ణ పాల్గొన్నారు.

# అనుమతులు ఓ చోట.. నిర్మాణం మరోచోట..!



**ప్రజాపక్షం/ఖమ్మం :** తల్లాడ గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా భవననిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ భవన నిర్మాణాలు తీసుకున్న అనుమతులు కంటే ఎక్కువగా నిర్మాణాలు చేపడుతున్నారు. భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ అనేది చాలా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రతి భవన నిర్మాణం చేసేటప్పుడు ఆభవనానికి చుట్టు పక్కల సెట్ బ్యాక్‌లు వదిలేయాలి. ఆతర్వాతనే భవన నిర్మాణం చేపట్టాలి. కాని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో అలాంటి నిబంధనలు ఎక్కడా కనిపించడం లేదు. బస్టాండ్ సమీపంలో వెంకట్రామ థియేటర్‌కి వెళ్లే దారిలో ఒక భవన నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతూ ఉంది. ఈ భవనానికి జిప్లస్‌టు అనుమతులు తీసుకుని జిప్లస్ త్రీ నిర్మాణాలు చేపడుతున్నారు. అదేవిధంగా భవనానికి చుట్టుపక్కల ఎక్కడ సెట్ బ్యాక్‌లు వదిలేయలేదు. రోడ్డుకు ఎంతో ప్రాముఖ్యత ఉండే డ్రైనేజిలు నిర్మాణం చేపట్టకుండా పూర్తిగా భవన నిర్మాణాలే చేపట్టారు. జవాజి భారతి పేరు మీద 2014లో గ్రౌండ్ ఫ్లోర్‌కి, 20023లో పస్ట్, సెకండ్ ఫ్లోర్‌కి అనుమతులు తీసుకున్నారు. తీసుకుంది జిప్లస్ టు అయితే జిప్లస్ త్రీ ఎలా నిర్మాణం చేపడుతున్నారని, అసలు ఈ భవనానికి సెట్ బ్యాక్‌లు ఎక్కడైనా ఉన్నాయా ఇది అధికారులకు కనిపించడం లేదా రోడ్డు అనుకుని రెండు పక్కల డ్రైనేజి నిర్మాణాలు అనుకూలంగా లేకుండా పూర్తిగా సెట్ బ్యాక్‌లు వదిలేయకుండా భవన నిర్మాణం ఎలా చేపడుతున్నారని, అధికారులు ఎందుకు భవన నిర్మాణాలపై పర్యవేక్షణ కొనసాగిచడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలకు,అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడితే నూతన గ్రామీణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం అధికారులు భవన నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే భవిష్యత్‌లో ఇలాంటివి పునారవృతం కావని, ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో జోక్యం చేసుకుని భవన నిర్మాణాలపై పర్యవేక్షణ కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

# గోనెసంచులను ప్రభుత్వం తక్షణమే సమకూర్చాలి

**-గోనెసంచుల కొరతతో నిలిచిన ధాన్యం కొనుగోలు**
**-ఏఐకెఎస్ జిల్లా సమితి సభ్యులు పారుపల్లి**



**ప్రజాపక్షం/బోనకల్‌:** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యకోలుగోలు కేంద్రంలో గత వారం రోజులుగా గోనెసంచులు కొరతతో ధాన్యం కోనుగోలు నిలిచిపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి గోనెసంచులను సమకూర్చాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆ సంఘం మండల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పారుపల్లి మాట్లాడుతూ.. ఐకెపీ ధాన్యకొనుగోలు కేంద్రాల్లో సంచుల కొరతతో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు రాత్రిళ్లు ధాన్యానికి కాపాల కాయాల్సి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ధాన్యం ఎక్కువ రోజులు ఎండకు ఎండడంతో తూకంలో నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సమయంలో వర్షం పడి ధాన్యం తడుస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. సకాలంలో గొనెసంచులు లేకపోవడంతో, ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేస్తుందని అన్నారు. దీంతో రైతులకు సకాలంలో నగదు అందక ఆర్థిక ఇబ్బందులు తలేత్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గోనెసంచులను అందుబాటులో తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, రైతు సంఘం నాయకులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు గుంపుల జయరాజు పాల్గొన్నారు.

# పత్రికలు వీరోచిత, రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నాయి..



**ప్రజాపక్షం/బోనకల్‌:** సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పత్రికలు వీరోచిత, రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నాయని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ప్రజాపత్రం పత్రిక క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్వాతంత్ర, ప్రజాస్వామ్యం కోసం మన దేశ ప్రజలు సాగించిన సుదీర్ఘ పోరాటంలో శత్రువులకు వ్యతిరేకంగా, బలమైన ఆయుధంగా పత్రికలు ఘనమైన పాత్రను నిర్వహించాయని అన్నారు. ముఖ్యంగా కమ్యూనిస్టు పత్రికలు ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించాయని, ప్రజాపోరాటాల్లో కమ్యూనిస్టు పత్రికల చరిత్ర ముడిపడి ఉందని అన్నారు. కమ్యూనిస్టు పత్రికలు పాలకుల అణచివేత విధానాలకు గురయ్యాయని, చరిత్రను తిరగవేస్తే, ఎంతటి పాశవిక అణచివేతకు గురయ్యాయో, కోర్టు కేసులను ఎదుర్కొన్నాయో తెలుస్తుందని అన్నారు. దేశంలో జరిగిన వీరోచిత పోరాటాలన్నింటిలో ఈ పత్రికల పాత్ర శ్లాఘనీయమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహరావు, ప్రజాపక్షం పత్రిక రిపోర్టర్ ఆకెన పవన్, ముష్టికుంట్ల శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, సిపిఎం నాయకులు ఉప్పర శ్రీను, దారగాని కృష్ణమూర్తి, ఏఐవైఎఫ్ మండల నాయకులు వై గిరి తదితరులు పాల్గొన్నారు.

# సంఘం బలంగా ఉంటేనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం



**ప్రజాక్షం/కొణిజర్ల :** ఉద్యోగలకు సంబందించి ఏసంఘమైనా బలంగా ఉంటేనే ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని కొణిజర్ల మండల విద్యాశాఖాధికారి అబ్రహాం అన్నారు. మండలకేంద్రం కొణిజర్లలో గురువారం ఎస్టీయు ఉపాధ్యాయసంఘం డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉద్యోగులకు ఉద్యోగసంఘాలు ఉండటం వలనే ఉద్యోగ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని సంఘాలు ఎప్పుడు ఉద్యోగ, ఉపాధ్యాయులవైపు ఉంటాయని అన్నారు. పాఠశాలల మౌళిక వసతుల అభివృద్ధికి కృషిచేస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో పాఠశాలల అభివృద్దికి నిధులు వచ్చాయని ఇంకా పరిష్కారం కాని సమస్యలకోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కొణిజర్ల కాంప్లెక్స్ హెచ్ఎం శాంతికుమారి, పల్లిపాడు కాంప్లెక్స్ హెచ్ఎం సుజాత, జెడ్‌పి హెచ్ఎస్ గుబ్బగుర్తి ప్రధానోపాధ్యాయులు శివనారాయణ, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక కరామత్‌ఆలి, కొణిజర్ల మండల అధ్యక్షుడు షేక్ సైదా, మహిళా కార్యదర్శి నాగమణి పాల్గొన్నారు.

# గోదావరి జలాల సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తాం

**-పాత డిజైన్ ప్రకారం సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేయాలి**
**-ముగ్గురు మంత్రులు జిల్లా రైతాంగానికి సమాధానం చెప్పాలి**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** గోదావరి జలాలు జిల్లాలో సాగు భూములకు అందే వరకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చడం వల్ల జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. పాత డిజైన్ ప్రకారం ఇల్లందు, కొత్తగూడెం,పినపాక మండలాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉంది కానీ డిజైన్ మార్చి గోదావరి నీళ్ళు జిల్లా రైతాంగానికి అందకుండా మోసం చేసిన మంత్రులు జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. ఇప్పటికైనా పాత డిజైన్ ప్రకారం సీతారామ ప్రాజెక్టు నిర్మించి గోదావరి నీటితో జూలూరుపాడు మండలాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు. అదేవిధంగా పోడు భూములకు త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని, గిరిజనేతరుల సాగులో ఉన్న పోడుభూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాం డ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసి మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సాగు భూములు సర్వే చేసి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను ఒకేసారి ప్రకటించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు మంజూరు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. భూమి లేని వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి పనికి లింకు పెట్టవద్దని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, యాసా నరేష్, మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు, ఈశ్వర్, చందర్ రావు, పద్మ, రాధాకృష్ణ, మాలోత్ రాములు పాల్గొన్నారు.

# ఆర్ఐని కలిసిన నాయకులు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలానికి ఆర్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చీమల ఆదినారాయణను గురువారం భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ , బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దెబ్బిందల సాయికుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. జూలూరుపాడు మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం ఏజెన్సీలో ట్రైబల్ పేద ప్రజలే కాకుండా వెనకబడిన షెడ్యూల్ కులాలకు చెందిన చాలామంది పేద ప్రజలు ఉన్నారని వారికి రాజ్యాంగబద్ధంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలాగా కృషి చేయాలని వారిని కోరినట్లుగా తెలిపారు.

# బిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండ లం కాకర్ల గ్రామానికి చెందిన ఢిల్లీ రాం బాబు ఇటీవల కాలంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు చెయ్యి విరగడం జరిగింది. వారి అవసరాలు నిమిత్తం గురువారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గుడిమెట్ల సీతయ్య, ఎస్కే కరీముల్లా, బలుగూరి నరసింహారావు, వేముల నరసింహులు ఆర్థిక సహాయం చేశారు.

# విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని జూనియర్ కళాశాలలో మరియు పేరువంచలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు, ఫ్యాన్లు, రాత పుస్తకాలు గురువారం పంపిణీ చేశారు. ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా పేద, నిరుపేద ప్రజలకు విద్యార్థులకు వితరణ చేస్తున్నామన్నారు. అదేవిధంగా విద్యార్థులు లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడి ఇష్టంతో చదవాలని విద్యార్థులకు తెలిపారు. తల్లిదండ్రులు ఆలోచనలకు ఆశయాలకు తగ్గట్టుగా చదివి ప్రతిభను చాటాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, పేరువంచ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, మౌలాలి, విద్యార్థులు విద్యార్థులతోపాటు కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, పరిమి భరత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను సన్మానం చేశారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు



**ప్రజాపంం/కొణిజర్ల :** మండల కేంద్రం కొణిజర్లలో రోడ్డు ప్రమాదాల గురించి విద్యార్థిని, విద్యార్థులకు కొణిజర్ల సూపర్‌జెమ్స్ పాఠశాల నందు రవాణాశాఖ వైరా ప్రాంతీయ అధికారి ఏ వరప్రసాద్ నేతృత్వంలో అసిస్టెంట్ మోటర్‌వెహికిల్ ఇన్స్‌పెక్టర్ రవిచంద్ర అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. రోడ్డు వారోత్సవాల్లో భాగంగా తొలుత ఈ పాఠశాలను ఎంచుకున్నట్లు తెలిపారు. సెల్ ఫోన్ డ్రయింగ్, రాష్ డ్రయివింగ్ , మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా జరిగే ప్రమాదాలు గురించి విద్యార్థులకు వివరించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనంపై ప్రయాణించొద్దని అన్నారు. అనంతరం రవాణాశాఖలో హోంగార్డుగా పనిచేసి రోడ్డు ప్రమాదంలో చనిపోయిన గొడ్డుగొర్ల వెంకటరమణ కుమార్తె లిఖితను పరామర్శించారు. ఈకార్యక్రమంలో కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరపంల్లి రామారావు, పాఠశాల ప్రిన్సిపాల్ కొణతం ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఎంవిఐను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# వృద్ధులు, వితంతువులకు రగ్గుల పంపిణీ



**ప్రజాపక్షం/ సత్తుపల్లి :** నిరుపేద వృద్ధులు, వితంతువులకు నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో చలికాలం దృష్ట్యా రగ్గులను పంపిణీ చేశారు. గురువారం పట్టణ పరిధిలోని అంబేద్కర్‌నగర్ కాలనీతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో రగ్గులు పంపిణీ చేసినట్లు సంస్థ అద్యక్ష,ప్రదాన కార్యదర్శులు గాదే నరసింహారెడ్డి, టోల కిరణ్‌లు తెలిపారు. స్థానిక కాకతీయ డిగ్రీ కళాశాల , గాయత్రి జూనియర్ కళాశాల డైరెక్టర్ శ్రీనివాసరావు తండ్రి సాంబశివరావు 3వ వర్ధంతి సందర్భంగా రూ. 10 వేల విలువ గల రగ్గులను స్వచ్ఛంద సంస్థకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ మాదిరాజు పుల్లారావు, నాగు, సుదీర్, సురేంద్ర సింగ్, మైలమాల ఏషయ్య,కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయంను కలిసిన అశ్వాపురం తహసీల్దార్



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా అశ్వాపురం తహసీల్దార్ స్వర్ణ కలిశారు. ఈసందర్భంగా పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వీర్రాజు మృతి

### నివాళులర్పించిన అయోధ్య



**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** మణుగూరు మండలం లోని పోలీస్ కాలనీ గ్రామానికి చెందిన అప్పన వీర్రాజు ( 55) మణుగూరు పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం ప్రమాదం జరగడంతో వెంటనే స్థానిక ఏరియా ఆసుత్రిలో చేర్పించడంతో అక్కడ వైద్యులు పరీక్షించి చికిత్స చేస్తుండగా బుధ వారం మృతి చెందారు. విషయం తెలియగానే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్.కె సర్వర్, ఏఐటి యుసి మణుగూరు మండల గౌరవ అధ్యక్షులు తోట రమేష్ తదితరులు హాజరై వీర్రాజు మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## పొదెంకు జన్మదిన శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/పాల్వంచ:** తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య జన్మదినం సందర్భంగా భద్రాచ లంలోని ఆయన స్వగృహం నందు వారిని మర్యా దపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ కలిశారు. ఈసందర్భంగా పొదెం వీరయ్యను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు అంతోటి పాల్, లాలు నాయక్, జ్ఞాని తదితరులు పాల్గొన్నారు.

## పొదెంను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు, పార్టీ విధేయులు పొదెం వీరయ్య జన్మదినము, నూతన సంవ త్సరం సందర్భంగా భద్రాచలంలోని వారి స్వగృహం నందు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమన్వయంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలు అంద జేసి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, అశ్వాపురం మండల కమిటీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియర్ ఏఐటియూసి క్యాలెండర్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఐటి యూసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, వర్కర్ యూనియన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేగాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** పినపాక మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పినపాక మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుని మర్యాదపూర్వ కంగా బిఆర్ఎస్ బూర్గంపాడు మండల నాయ కులు కలిశారు. ఈసందర్భంగా శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు బొల్లు సాంబ శివరావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వీకెండ్ వ్యవసాయంలో జీకేఎఫ్ టీం



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** ప్రస్తుత కాలం లో, చాలా మందికి వ్యవసాయం, ప్రకృతితో అనుసంధానం లేదు. దీనిని అధిగమించడా నికి వారాంతపు వ్యవసాయం, వ్యవసాయ పర్యటనలతో, వాతావరణం, పర్యావరణం గురించి నేర్చుకోవడానికి సహాయపడుతుందని జీకేఎఫ్ సంస్థ అధినేత ఎస్కే ఎం పాషా అన్నారు. గురువారం సోంపల్లి గ్రామంలోని వ్యవ సాయ క్షేత్రంలో జీకేఎఫ్ అధినేత, టీం సభ్యులు వీకెండ్ వ్యవసాయంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి శారీరక, మానసిక ఉల్లాసానికి వ్యవసాయం ఎంతో దోహదపడుతుందని, వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఈ వీకెండ్ అగ్రికల్చర్ అనేది ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# నేడు పెన్షనర్స్ డైరీ ఆవిష్కరణ

**- ముఖ్యఅతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే కూనంనేని**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వ ఫెన్షనర్ల సంఘం(ఎస్‌జిపిఎటి) ఆధ్వర్యంలో 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ సీనియర్ ఫెన్షనర్లకు సన్మానం శక్రవారం జరుగుతుందని, జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ఫెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు. గురువారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లా డుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఈ కార్య క్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, అలాగే తెలంగాణ జెఎసి సెక్ర టరీ ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు అర్వాణి రాజేంద్రబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి.నర్సింహారావు, ఖాజానా శాఖ డిడి ఎస్‌వి ఎస్ నర్సింహారావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కస్తాల సత్యనారా యణ, ఖమ్మం ఎస్‌టిఓ మోదుగు యాలాద్రి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికు మార్, ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు భాస్కరాచారి, ఉపాధ్యక్షులు పెదమళ్ల సత్యనారాయణ, రామనాథం, కార్యదర్శులు అల్లిక నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తన మరణం తరువాత నేత్రదానం

**అభినందనలతో ముంచెత్తిన స్థానికులు**





**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** మణుగూరు పట్టణానికి చెందిన ఆదర్శనగర్ ప్రాంత నివాసి కూలి నాగేశ్వరరావు హైదరాబాద్‌లో ఉన్న తన కుమారుని వద్దకు వెళ్లి అక్కడే ఉంటున్నారు. అయితే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఇంట్లో వారందరూ సంతోషాన్ని గడపాలనుకుంటున్న సమయంలో నాగేశ్వరరావుకు గ్యాస్ ట్రబుల్ ఆరోగ్య సమస్య ఉన్నందువల్ల గత రాత్రి డిసెంబర్ 31 మందుల షాప్ కెళ్ళి మందులు కొనుగోలు చేస్తున్న సమయంలో గుండెపోటు వచ్చి అక్కడే కుప్పకూలి పోయి మరణించినట్లు నాగేశ్వరరావు వియ్యంకులు, ప్రముఖ నేత్ర వైద్య సహాయకులు గంజికుంట్ల సంజీవరావు బుధవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు బోరున విలపించారు. అయితే కుటుంబ సభ్యులు భార్య సుజాత, కుమారులు అభిలాష్, అవినాష్ గొప్ప మనసుతో తన తండ్రి కళ్ళను ఇతరులు కళ్ళు లేని వారికి నేత్రదానం చేయాలనే సంకల్పంతోఉస్మా నియా జనరల్ హాస్పిటల్ హైదరాబాద్‌లో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు తండ్రి రెండు కళ్ళను అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు కుమారులు మాట్లాడుతూ తమ తండ్రి రెండు నేత్రాలను చూపు లేని వారికి దానం చేయడం వల్ల తండ్రి ఎంతో ఆనందిస్తారని దుఃఖంతో తెలిపారు. మామయ్య సంజీవరావు ఆధ్వ ర్యంలో నాన్న కళ్ళను డొనేట్ చేయడం వల్ల తిరిగి మా నాన్న కళ్ళతో చూపు లేని వారు చూపు పొంది ప్రపంచాన్ని, మమ్మల్ని ఎప్పుడూ చూస్తూ ఉంటారని బాధాతప్త హృదయంతో చెప్పిన మాటలు పలువు రిని భావోద్వేగానికి గురిచేశాయి. సందర్భంగా స్థానికులు తన తండ్రి నేత్రాలను ఇతరులకు దానం చేయడంతో స్థానికులు అవినాష్, అభి లాష్, సుజాతలను అభినందనలతో ముంచెత్తారు.

# నిరంతరం శ్రమించిన మహానేత ఎబి బర్ధన్

**-కార్మిక చట్టాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన బర్ధన్**
**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**



**ప్రజాపక్షం/పాల్వంచ:** శ్రమ జీవుల విముక్తి కోసం నిరంతరం శ్రమిం చిన మహానేత ఎబి బర్ధన్ అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సిపిఐ, ఏటిఐయూసి మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి బర్ధన్ 9వ వర్ధంతిని గురువారం చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్ళ వయస్సులోనే సిపిఐ సభ్యుడిగా చేరి అనేక ప్రజా ఉద్యమా లకు నాయకత్వం వహించాడన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న అటవీ హక్కుల చట్టం, భవన నిర్మాణ కార్మిక చట్టం, సమాచార హక్కు చట్టం ఏబి బర్ధన్ కృషి ఫలితమేనన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తనవంతు కృషి చేశా దన్నారు. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, ఏఐటి యూసి ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీ కేంద్రంగా పని చేశారని, అ సమ యంలో విద్యుత్ రంగంలో జాతీయ స్థాయిలో బలమైన ఏఐటియూసి యూనియన్‌ను నిర్మించడంతో పాటు విద్యుత్ రంగ ట్రేడ్ యూనియ న్‌ల వంటివి కలిపి జాతీయ స్థాయి కమిటీ ఏర్పాటు చేశారన్నారు. 16 సంవత్సరాల పాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా విశేష సేవలందించి కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు చిత్తశుద్ధితో కృషి చేశారని, ఆయన ఆశయాలకు నేటితరం నాయకులు కార్యకర్తలు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివా సరావు, ఇట్టి వెంకట్రావ్, మన్నె వెంకన్న, ఎస్‌ఏ రెహమాన్, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, జకరయ్య, కోటి నాగేశ్వరరావు, బీవీ సత్యనారా యణ, కరీం, కృష్ణ, ఆదినారాయణ, బిల్ల రంగయ్య, ఎస్‌కే లాల్ పాషా, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి ఆర్థికసాయం అందజేసిన సిఐ, పోలీస్ సిబ్బంది



**ప్రజాపక్షం/అశ్వాపురం:** జాతీయ స్థాయి క్రీడలకు వెళుతున్న తాటి మనోజ్‌కు సిఐ అశోక్‌రెడ్డి, పోలీస్ బృందం ఆర్థిక సహాయం అందజేశారు. అశ్వాపురం మండలంలో గ్రామీణ ప్రాంతమైన కట్టం వారి గూడెం గ్రామానికి చెందిన తాటి మనోజ్ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి, ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యను కొనసాగిస్తున్నారు. నవంబర్ 5వ తారీఖున ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడ పోటీలలో ట్రిపుల్ లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానంలో రాష్ట్ర క్రీడ పోటీలకు ఎంపి కయ్యాడు. అనంతరం డిసెంబర్ 30న సికింద్రాబాద్, జింఖానా స్టేడి యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలలో మన తెలం గాణ రాష్ట్ర నుండి ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. ఈనెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్ర, రాంచీ స్టేడియంలో అథ్లెటిక్స్ క్రీడ పోటీలు నిర్వహించనున్నారు. అక్కడికి వెళ్లే పరిస్థితి లేక కడు పేదరికం అవ్వడం వల్ల ఆర్థిక స్తోమత లేక ఎవరైనా సాయం చేస్తే జాతీయ స్థాయిలో ఆడి గెలుపొందిన రాష్ట్రా నికి జిల్లాకి మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తానని ఆ క్రీడాకా రుడు వేడుకొనగా మీడియా ముఖంగా తెలియజేసిన విషయాన్ని తెలు సుకున్న అశ్వాపురం సిఐ అశోక్‌రెడ్డి, వారి పోలీస్ బృందం ఆ క్రీడాకా రుడికి వారి మండల పోలీస్ శాఖ తరపున రూ 6వేలను ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈసందర్భంగా క్రీడాకారుడు తాటి మనోజ్ సిఐ, పోలీస్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రాణాలపై పట్టింపేదీ..!

**-ప్రమాదాల వల్ల గాల్లో కలిసిపోతున్న ప్రాణాలు**
**-నిత్యం రక్త మయంగా మారుతున్న ఇల్లందు-కారేపల్లి రహదారి**
**-నిద్రావస్థలో సంబంధిత శాఖ అధికారులు**
**-ఆర్అండ్‌బి శాఖ మంత్రి సారూ దృష్టి సారించండి**







**ప్రజాపక్షం/కారేపల్లి:** అమ్మ ఇల్లందు వెళ్లి వస్తాను అని బయలు దేని కుమారుడు శవమై ఇంటికి చేరితే ఎలా ఉంటుంది..డాడి ఎక్కడికి వెళు తున్నారు అని అడిగిన కూతురుకి ఇల్లందు వెళ్ళొస్తా నీ కోసం ఏమైనా తీసుకొస్తా అని చెప్పి బయలు దేరిన తండ్రి మృతదేహమై ఇంటికొస్తే ఎలా ఉంటుంది..నిత్యం అందే జరుగుతుందని ఈ ఇల్లందుకారేపల్లి రహదారిపై. నిన్నటికి నిన్న రెండు ప్రాణాలు కనీసం 45 సంవత్సరాల వయస్సు లోపు వారే, ఇంతకు ముందు అక్టోబర్ నెల మొదటి వారంలో మూడు ప్రాణాలు బలై పోయాయి. అంటే దాదాపు మూడు నెలల వ్యవ ధిలో ఐదు ప్రాణాలు ఆవిరై పోయాయి. ఇలా నిత్యం ఇంటి నుండి పని మీద ఇల్లందు లేదా కారేపల్లి వెళ్లే ప్రజలు తిరిగి ఇంటికి చేరే వరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి.

**ఎందుకు నిత్యం ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు...**

గత మూడు నెలల వ్యవధిలో ఐదు ప్రాణాలు తీసుకున్న ఈ రహదారి వల్ల ప్రాణాలు పోగుట్టుకున్న వారి లిస్ట్ చాలా పెద్దదే. ఇల్లందు నుండి కారేపల్లి వెళ్ళాలి అన్నా కారేపల్లి నుండి ఇల్లందు రాకపోకలు కొనసాగా లని అంటే ఇదే ప్రధాన రహదారి. ఈ దారి రెండు జిల్లాలు ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలాలైన ఇల్లందు సింగరేణి మండలాల ప్రజలను కలిపే దారి కూడా ఇదే, అలాంటి ఈ దారి ముప్పై మూడు వంకరలు, అలాగే రోడ్డు ఇరువైపులా గుబురు పొద లతో ఆలముకొని ఉంటుంది. ప్రతి వంద నుండి రెండు వందల మీటర్ల దూరంలో మూల మలుపులు ఎంత జాగ్రత్తగా వెళదామని ప్రయాణి కులు ప్రయత్నం చేసిన ఏ మూలలో ఏమొస్తుందో అని గ్రహించలేని పరిస్థితి. రోడ్డు ఇరువైపులా ఉండే గుబురు పొదల వల్లన ఈ పరిస్థితి దాపరించింది. ఇలా గుబురు పొదల వల్లన నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గం ఎన్నో ప్రాణాలు గాల్లో కలసి పోవడానికి మూల కారణంగా మారుతుంది. అలాగే ఈ రోడ్డుపై ఎటువంటి హెచ్చరిక బోర్డులు, ప్రమాద మూలల వద్ద ఎటువంటి రోడ్డు డివైడర్స్ లేని కారణంగా ప్రయాణికులు ఎదురు ఎదురుగా వస్తూ ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడటం శోచనీయం.

**ఆర్అండ్‌బి శాఖ మంత్రి సారూ దృష్టి సారించండి...**

నిత్యం ఎన్నో ప్రమాదాలకు కారణమవుతూ ఎన్నో ప్రాణాలు గాల్లో కల వడానికి కారణంగా మారిన ఈ రోడ్డుపై ఆర్అండ్‌బి శాఖ మంత్రి సారూ జర దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డును వెడల్పు చేసి డబుల్ లైన్ రోడ్డుగా మార్చడంతో పాటు మూల మలుపుల వద్ద డివైడర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతు న్నారు. ఈ రోడ్డు రెండు జిల్లాల ప్రజల రాకపోకలు కొనసాగించే రోడ్డు మాత్రమే కాకుండా దాదాపు తెలంగాణ వ్యాప్తంగా సుమారు ఐదు జిల్లాల ప్రజలు అక్టోబర్ మాసంలో జరిగే శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవాలయానికి దర్శనం నిమిత్తం దాదాపు నాలుగు నుండి ఐదు లక్షల మంది జనాలు ఈ మార్గం ద్వారా ప్రయాణం కొనసాగిస్తున్నారు. కాబ ట్టి ఈ మార్గం కేవలం రెండు మండలాలలను కలిపేదిగా చూడకుండా రెండు జిల్లా ప్రజలను కలిపేదిగా, ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మ అమ్మ వారి దసరా ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని సత్వరమే ఈ రోడ్డుని అంతర జిల్లాలను కలిపు రహదారి మార్గంగా దృష్టిలో పెట్టు కొని డబుల్ లైన్ రహదారి మంజూరు చేసి ప్రమాదాలకు మూల మలు పుల వద్ద డివైడర్లు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను రోడ్డు ప్రమాదాల బారి నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## చర్ల మండలంలో గ్రావెల్ దందా..!

**- ప్రభుత్వాదాయానికి గండి**
**- మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతులు శూన్యం**



**ప్రజాపక్షం/చర్ల :** మండలంలోని ఇసుక రీచ్ లకు రహదారులు నిమిత్తం గుట్టలను నిలు వునా తోడేస్తున్నారు ఇసుకమైనింగ్ కాంట్రా క్టర్లు. మండలంలోని మొగళ్లపల్లిపరిధిలోని గోదా వరి పరివాహక ప్రాంతంలో గల చింతకుం టలో 34.20 ఎకరాల్లోనూ, మొగళ్లపల్లి పరి ధిలోని 30 ఎకరాల్లోనూ సీతమ్మసాగర్ ప్రాజెక్టు డీసెల్టింగ్ పేరట ఇసుకరీచ్‌లకు ప్రభుత్వం నుండి అనుమ తులు వచ్చాయి. భూమిపుత్ర మహిళా గిరిజన మహిళా గిరిజన ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టర్ మ్యాచ్‌వల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ మొగళ్లపల్లి పేరిట ఈ అనుమతులున్నాయి. గిరిజన సొసైటీ ద్వారా అనుమతులు పొందిన డీసెల్టింగ్ ఇసుక క్వారీకి రేసింగ్ కాంట్రాక్టర్ల పేరిట కొందరు వ్యక్తులు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసు కోకుండా క్వారీకి రహదారుల నిమిత్తం గ్రావెల్ తవ్వకాలు ప్రారంభిం చారు. ఇక ప్రైవేటు వ్యక్తి పేరిట పట్టాభూమిలో ఉన్న గ్రావెల్ గుట్టను మైనింగ్ అండ్ జియాలజీ, రెవెన్యూశాఖల వద్ద నుండి ఎటువంటి అను మతులు లేకుండానే సంబంధిత డిపార్ట్మెట్ నుండి ఎన్‌ఓసి తీసుకో కుండా గత వారం రోజులుగా ఇష్టాను సారంగా తవ్వకాలు సాగిస్తున్నారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఖజానాకు భారీ గానే గండిపడిందని చెప్పొచ్చు. సుమారు 64 ఎకరాల్లో 6,50,595 క్యూబిక్ మీటర్ల ఇసుకును లారీల ద్వారా తోడుకునేందుకు భారీగానే గ్రావెల్ అవసరం ఉంది. మైనింగ్, రెవెన్యూశాఖల అనుమతులు తీసుకున్నట్లయితే సమయం వృధా అవుతుందని భావించిన బినామీ కాంట్రాక్టర్లు మండలంలోని సంబంధిత ఆయా శాఖల అధికారులకు ఆమ్యామ్యాలు సమర్పించి భారీగానే గ్రావెన్ తోలకాలు సాగిస్తున్నారనే విమర్శలున్నాయి. స్థానిక అవసరాల నిమిత్తం ఒకటి, రెండు ట్రక్కుల గ్రావెల్ తోలుకుంటే తమ విశ్వరూపాన్ని చూపించే అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిం చడం పై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ గ్రావెల్ వ్యవహారాలపై జిల్లా కలె క్టర్ దృష్టి సారించి, తగు విచారణ జరిపించి, సంబంధిత వాహనాలను సీజ్ చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చర్చకు తెరలేపిన ఫ్లెక్సీ రాజకీయం..!




**ప్రజాపక్షం/దమ్మపేట:** కొత్త సంవత్సరం కొత్త వివాదానికి తెరలేపారు కాంగ్రెస్ కార్యకర్తలు. ఇప్పటికే మండలంలో మూడు వర్గాలుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయితీ పరిధిలోని రామ చంద్రపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ ఫోటో కనిపించ కపోవడం స్థానికంగా చర్చనీయంశం అయ్యింది. తుమ్మల వర్గానికి కావా లనే జారే ఆదినారాయణ ఫోటో ఫ్లెక్సీలో ఏర్పాటు చేయలేదని ఇది గిరిజన ఎమ్మెల్యే ను అవమానించినట్లేనని మండల వ్యాప్తంగా జారే అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ లో పొరపాటు దొర్లిందని దానిని మార్చి వెంటనే మరో ఫ్లెక్సీ ఏర్పాటు చేయటం జరుగిందని సదరు నాయకుడు వివరించారు.

## ఎంఎల్ఏ పాయంకు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మణుగూరులోని ప్రజా భవన్ నందు పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును పినపాక నియోజక వర్గ బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం కొండ వాసుదేవరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నూతన సంవ త్సరం శుభాకాంక్షలను తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బెల్లకొండ రామారావు, కమటం వెంకన్న, బెల్లకొండ ప్రసాదరావు, తుపూడి శ్రీనివాస్, మణుగూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

**పొదెం వీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వాసుదేవరావు....**

భద్రాచలంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్యను పినపాక నియోజకవర్గ బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లకొండ వాసుదేవరావు కలిసి జన్మదిన శుభాకాంక్షలను పుష్పగుచ్ఛం అందించి తెలిపారు. అదే విధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిపిసిసి సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, తదితరులు ఉన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** పాల్వంచ పట్టణం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యా లయం ముందు రైతాంగ సమస్యలపై అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు నూపా భాస్కర్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక చట్టాలకు వ్యతిరేకంగా పంజాబ్ రైతులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే వారిపై కాల్పులు జరిపి, లాఠీ చార్జి చేసి, అరెస్టు చేసి జైల్లో పెట్టడం దుర్మార్గమని అన్నారు. నోడా జైల్‌లో ఉన్న రైతు నాయకులను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రాయబారపు వెంకటే శ్వర్లు, పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి పూనెం రమేష్, పాల్గొన్నారు.

## తాండ్ర నారాయణరావుకు తాటి నివాళి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** పాల్వంచ పట్టణంలో తాండ్ర నారాయణరావు 16వ వర్ధంతిలో బూర్గంపాడు, అశ్వారా వుపేట మాజీ ఎంఎల్ఏ, రాష్ట్ర మాజీ ట్రైకర్ ఛైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, తాండ్ర రాంబాబు, నరాటి ప్రసాద్, తాండ్ర ప్రభాకర్‌రావు, బైటి రాజేష్, వాడే నాగరాజు, నరాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** నూతన సంవత్సరం సందర్భంగా పాత పాల్వంచ లోని షిర్డీ సాయి బాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవ త్సర క్యాలెండర్‌ను రాష్ట్ర మార్కెఫెడ్ డైరె క్టర్, డిసిఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు ఆవిష్కరించారు. గురువారం దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కొత్వాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా దేవాలయంలో కొత్వాల, సతీమణి విమలాదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, సభ్యులు చింతల చెర్వు జనార్ధనరెడ్డి, ముదిగొండ శ్రీని వాసరావు, లోగాని వెంకటసత్యనారాయణ, రొయ్యల రామకృష్ణ, రఘు, దొప్పలపూడి వెంకటేశ్వరరావు, పాశం నాసరయ్య, కునా శ్రీకుమార్, అయినాల విజయకుమారి, సామ్రాజ్యం, గుడవెల్లి నరేందర్, వీర రాఘవమ్మ, టైలర్ ప్రభాకర్‌రావు, అక్కినేని సతీష్ పాల్గొన్నారు.

## పెద్ద వెంకటాపురం గ్రామంలో హెల్త్ క్యాంప్



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లిలోని పిహెచ్‌సి వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో పెద్ద వెంకటాపురం గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని మొత్తం 49 మందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. అందులో ఇద్దరికి జ్వరం వచ్చినట్లు నిర్ధారించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్నా వెంటనే పిహెచ్‌సికి రావాలని సూచించారు.

# బిటి రోడ్డు నిర్మాణమంతా కాంట్రాక్టర్ ఇష్టమే..?

**-వర్క్ ఆర్డర్ నిబంధన అవసరం లేదనుకుంటా..?**
**-పంచాయతీరాజ్ అధికారులు పర్యవేక్షణ ఎక్కడ**






**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం అంబేద్క నగర్ నుండి పాత పినపాక వరకు రూ.2కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. కాని ఈ నిర్మాణ పనులు పూర్తిగా వర్కర్ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు పర్యవేక్షించాల్సిన సంబంధిత పంచాయతీ రాజ్ అధికారులు అటువైపు చూసిన దాఖలాలు లేవని చెప్పవచ్చు. రూ.2కోట్ల నిర్మాణం పనులు చేసేటప్పుడు నిర్మాణ పనులు పూర్తికాక ముందే వేసిన కంకరకు ఇరుపక్కల రెడ్ గ్రావెల్ తోలడటం విశేషం. ఎందుకంటే గ్రావెల్ లెవల్ ఎంతవరకు పోయాలని ఏ విధంగా పోయాలి అనేది వర్క్ ఆర్డర్లో ఉంటుంది. కాని వర్క్ ఆర్డర్ ప్రకారం గ్రావెల్ పోయకుండా నామమాత్రంగా పోసుకుంటూ వెళ్లి గ్రావెల్ ఎత్తు కనిపించకుండా ముందుగానే మట్టితో సమానం చేశారు. అదేవిధంగా గ్రావెల్ పోసిన తర్వాత నుండి కనీసం ఈ రోడ్డుపై వాటర్ క్యూరింగ్ చేయటం మరచిపోయారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు నాసిరకంగా ఇష్టానుసారంగా వర్క్ ఆర్డర్కు వ్యతిరేకంగా జరుగుతున్నప్పుడు పట్టించుకోవాల్సిన పంచాయతీరారరజ్ అధికారులు ఎందుకు మౌనం విడటం లేదో అర్థం కావటం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంబేద్కర్ నగర్ నుండి పాత పినపాక వరకు కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం లేకుండా చూడాలని, అదేవిధంగా నాణ్యత లోపం ఉంటే దానిని తొలగించి తిరిగి నాణ్యతతో రోడ్డు వేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సిఎంఆర్ కళాశాల వీడియో ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపించాలి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** మేడ్చల్ సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలల గర్ల్స్ స్టూడెంట్స్ వీడియోలు ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మేడ్చల్ సీవార్లో ఉన్న సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినీల బాత్రూమ్‌లలో గత 3 నెలలనుండి స్పై కెమోరాలు పెట్టి అశ్లీల వీడియోలు తీస్తున్నారని, కళాశాలలో సౌకర్యాలు, ఫీజులు అక్రమాలు గురించి ప్రశ్నిస్తున్న విద్యార్థినీలను అట్టి వీడియోలు బయట పెడతామని బెదిరింపులు బ్లాక్మెయిట్ పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ చర్య సభ్య సమాజం తలదించుకునేలా ఉందని విమర్శించారు. ఈ చర్యలను అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే వార్డెన్ ప్రితిరెడ్డిని, మల్లారెడ్డి, గోపాల్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్, వంశీ, జిల్లా నాయకులు రాకేష్ రాజు, ప్రతాప్, నరేష్, గోపి, రోహిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్రికారంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న ప్రజాపక్షం

**తహాసిల్దార్ పి.వి.రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎస్ఐ కూచిపూడి జగదీష్**




**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ప్రజలను చైతన్యవంతం చేస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజాపక్షం దినపత్రిక పని చేస్తుందని తహాసిల్దార్ పి.వి.రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎస్ఐ కూచిపూడి జగదీష్, అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ప్రజాపక్షం దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను తిరుమలాయపాలెం ప్రజాపక్షం రిపోర్టర్ మేకల నాగరాజు తో కలిసి ఆవిష్కరించి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను,సామాజిక అంశాలను నిరంతరం ప్రజలకు చేరవేస్తూ ప్రజాపక్షం దినపత్రిక అగ్ర స్థానంలో నిలిచిందన్నారు. సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను, సమగ్ర సమాచారాన్ని అందరికంటే ముందు ప్రజలకు అందించడంలో ప్రజాపక్షం సఫలీకృతమైందని పేర్కొన్నారు. అతి తక్కువ కాలంలోనే పత్రికా రంగంలో ప్రజాపక్షం దిన పత్రిక నూతన ఒరవడిని సృష్టించిందని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు మండల అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు ప్రజాప్రతినిధులకు వివిధ పార్టీ నాయకులకు ప్రజాపక్షం రిపోర్టర్ మేకల నాగరాజు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ నరసింహారావు, కానిస్టేబుల్ హరికృష్ణ, రికార్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మదన్‌లాల్‌కు శుభాకాంక్షలు

**-తెలిఢపిన బిఆర్ఎస్ నాయకులు**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్‌ను ఖమ్మంలో ఆయన నివాసం నందు కలిసిన వైరా బిఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అప్పం సురేష్, గుజ్జర్లపూడి దేవరాజ్, మోటపోతుల సురేష్, తోటకూర వీరబాబు యాదవ్ పాల్గొన్నారు.

# లారీ టైరు కూలీలపై దూసుకెళ్లిన ఘటనలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు








**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** మండల పరిధిలోని పిండిప్రోలు సమీపంలో వరంగల్ వైపు నుండి ఖమ్మం వెళ్తున్న లారీ టైరు ఊడి కూలీల పైకి వెళ్ళిన సంఘటనలో వలస కూలీలకు తీవ్ర గాయాలు అయిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం రూరల్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఏనుగుతల నిర్మల, బెల్లంకొండ రమ పిండిప్రోలు గ్రామంలోని చామకూరి కిరణ్ రైతు మిర్చి తోట కోసేందుకు వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో పిండిప్రోలు సమీపంలోని పాపాయిగూడెం స్టేజి వద్ద ఆగి ఉన్న వ్యవసాయ కూలీలపై కరీంనగర్ నుండి బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం వెళుతున్న చిప్స్ లోడ్ లారీ రన్నింగ్ లో టైరు ఓడి కూలీలపై దూసుకువెల్లగా ఏనుగుతల నిర్మల, బెల్లంకొండ రామ కి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనం ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ నుండి చిప్స్ లోడు తో ప్రతిరోజు వందల లారీలు రాత్రి పగలు వేగంతో వస్తున్నాయని దానివలన లారీలో ఉన్న దుబ్బలేసి వాహనదారుల కళ్ళల్లో పడి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే, మువ్వా



**ప్రజాపక్షం/దమ్మపేటః** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబులు గురువారం దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో దొడ్డా భారతమ్మ దశ దిన కర్మలలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు.. అనంతరం సత్తుపల్లి పట్టణంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి అన్నయ్య పాశం సత్యం దశదిన కర్మలో పాల్గొని ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు, మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గత పాలకుల వల్ల పది సంవత్సరాలుగా అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలో అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందని, యువత ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకుపోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫదరేషన్ నేలకొండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 2025 సంవత్సరంనకు సంబంధించిన క్యాలెండర్ మరియు డైరీ ని మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ఎక్కువ మంది పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారికి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయులు సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయులని అంకితభావంతో పని చేస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు అరవింద్ కుమార్, పద్మ, మండల ప్రధాన కార్యదర్శి తోర్తి గురవయ్య, కోశాధికారి జ్యోతి, ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ఎస్కే నవాబ్ సాహెబ్, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, అరుణ, వేణు, నాగమణి, షాహిన్ మొదలగువారు పాల్గొన్నారు.

# టీజీఐడిసి చైర్మన్ మువ్వాకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/ సత్తుపల్లి :** నూతన సంవత్సరం సందర్భంగా సత్తుపల్లి పట్టణానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబుకు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు, మువ్వా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని గుడిపాడులో గల మువ్వా వ్యవసాయ క్షేత్రంలో బారీ కేక్ ను అభిమానులతో కలిసి కట్ చేసిన మువ్వా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఇంటా సంతోషాలు నిండాలని, అందరూ ఆయూరారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.. అనంతరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనిధి ఆసుపత్రి, కేఎల్ ఆర్ క్లాత్ షోరూం ను ప్రారంభించారు. మువ్వా వెంట మానస నానీ. దొడ్డా రాజేంద్రప్రసాద్( అమ్ములు), దొడ్డా కిషోర్, నాగరాజు, కొత్తూరు కోటేశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం/పెనుబల్లిః** పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గురువారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, తహశీల్దార్ ప్రతాప్, ఎంపీడీఓ అన్నపూర్ణ, యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్, కళాశాల ప్రిన్సిపాల్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ చరిత్ర అంతా పోరాటాలమయం

**- శత వసంతాల వేడుకల్లో బాగం**



**ప్రజాపక్షం/ మధిర :** సిపిఐ వందేళ్ల చరిత్ర అంతా పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాటాలేనని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. మండల పరిధిలోని మడుపల్లిలో సిపిఐ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ శతాబ్ది దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పతాకాన్ని పార్టీ కార్యాలయం వద్ద బాగం హేమంతరావు ఆవిష్కరించగా మడుపల్లి మెయిన్‌రోడ్డులో ఉన్న వ్యసాయ కార్మిక సంఘం స్థూపం వద్ద సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మడుపల్లి గచ్చు సెంటర్‌లోని సిపిఐ స్థూపం వద్ద రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొత్త కాలనీలోని సిపిఐ స్థూపం వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, బ్యాంక్ సెంటర్‌లోని సిపిఐ స్థూపం వద్ద జిల్లా కార్యవర్గసభ్యురాలు మందడపు రాణి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో బాగం మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో పోరాటాల పురిటి గడ్డగా ఖమ్మం జిల్లా ఖ్యాతి గడిచిందని, అమరుల త్యాగాలు, అనన్య పోరాటాలు జిల్లాలో ఎర్రజెండాను మరింత ఎరుపెక్కించాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది సిపిఐ మాత్రమేనన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటంలో, వేలాది ఎకరాలు భూమి పేదలకు భూమి పంచడంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందని అన్నారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశ్‌రావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మ ణ్, చావా మురళీ కృష్ణ, పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామానుజం, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు, నాయకులు కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు విజయవంతం చేయాలి

**-కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**
**-కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర సంబురాలు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నూతన సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైన ఇందిరమ్మ ఇళ్లు, అర్హులకు గ్యారెంటి పథకాల అమలు, జాతీయ రహదారుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యాక్రమాలను విజయవంతంగా జరిగేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం నూతన కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్‌లో జరిగిన నూతనసంవత్సర వేడుకల్లో ఆయన మాట్లాడారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, ట్రైని కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి కెక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలని, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలన్నారు. జిల్లా ప్రగతిలో సహాయ సహకారలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, రోజు శారీరక వ్యాయమం చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వ్యక్తి గత జీవితంలో కూడా సఫలికృతం కావాలని ఆకాంక్షించారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌ను పక్కాగా పాటించాలన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన విధులను విజయవంతంగా చేస్తూనే వ్యక్తిగత బాధ్యతలను సైతం పక్కాగా నిర్వహించుకోవాలని అందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌ను లాభదాయకంగా నడపాలి

**-క్యాంటిన్‌ను పరిశీలించిన కలెక్టర్**
**-మెనూ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశం**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌ను లాభదాయకంగా నడపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌ను ఆయన పరిశీలించి నిర్వహకులు, డిఆర్డిఓ సన్యాసయ్య తో మాట్లాడారు. క్యాటిన్ వద్ద పాత్రలు కడిగేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉద్యోగుల డిమాండ్ మేరకు మెనూ ఏర్పాటు చేయాలని, క్యాంటిన్‌కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు అందిస్తున్న సేవలు, భోజనం నాణ్యత, పదార్థల రుచిపై వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరిస్తూ లోటుపాట్లు లేకుండా క్యాంటిన్‌ను లాభదాయకంగా నడపాలన్నారు. వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే వారికి రెండవ అంతస్తూలో క్యాంటిన్ ఉన్నట్లు తెలిసే విధంగా కార్యాలయ ఆవరణ, బస్టాప్ వద్ద సూచికబోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. క్యాంటిన్‌లో బయటి భోజనం అనుమతించరాదని, ఉద్యోగులు తమ వెంట తెచ్చుకున్న భోజనాన్ని వారికి కేటాయించిన భోజనశాలలో కూర్చుని తినేవిధంగా సూచించాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు డిఆర్డీఓ నూరొవుద్దీన్ తదితరులు ఉన్నారు.

## మామునూరు లక్ష్మీపురం బైపాస్ రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** మండల పరిధిలోని మామునూరు గ్రామం నుండి లక్ష్మీపురం వరకు నిర్మించనున్న బైపాస్ రోడ్డు పనులను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కృషితో మంజూరైన ఈ రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటుగా మండల అభివృద్ధిపై భట్టివిక్రమార్క ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగవుతుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన భట్టివిక్రమార్కకు గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు కృష్ణారావు, ప్రవల్లిక, మారాబత్తుల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు వైకల్యాన్ని అధిగమించి స్వశక్తితో ఎదగాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** దివ్యాంగులు తమ వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో, స్వసక్తితో ఎదగాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. గురువారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ (ఎం) కార్యాలయంలో ఎస్‌ఆర్డిఎస్ ఎనేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల స్వయం ఉపాధి శిక్షణపై మార్గదర్శి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిజేఏసీ చైర్మన్ పీవీ చలమయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులంతా వ్యాపార నైపుణ్య శిక్షణ సామర్థ్యాలను పెంచుకొని ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారానే వారికి జీవన భద్రత కలుగుతుందన్నారు. అనంతరం టిడి జేఏసీ ఆధ్వర్యంలో దివ్యాంగులకి బ్యాటరీ సైకిల్ అవసరమైన వారికి చేతి కర్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, ఎస్‌ఆర్డిఎస్ ప్రతినిధి ధరావత్ జానకి సాయికిరణ్, నేలకొండపల్లి ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, సిపిఐ (ఎం) మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరావు, ఎనేబుల్ కమిటీ ప్రతినిధులు, వందమంది దివ్యాంగులు పాల్గొన్నారు.

## వరహావతారంలో రామయ్య



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామివారి ఆలయం ఆధ్వర్యంలో జరుగుతున్న ముక్కోటి అధ్యనోత్సవాల్లో భాగం గా గురువారం స్వామివారు వరాహావతారంలో భక్తులకు దర్శమిచ్చారు. స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేక పూజలు చేసి పల్లకీలో మిధిలా స్టేడియం వేదిక వద్దకు మేళతాళాల నడుమ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా భక్తులు రామనామ స్మరణ చేశారు. ఈ రూపంలో ఉన్న స్వామిని దర్శించుకోవడం వల్ల సకల బాధలు తొలగిపోతాయని భక్తుల అపార నమ్మకం. సాయంత్రం రాజవీధిలో తిరువీధి సేవ నిర్వహించారు.

## గోదావరి తీరంలో సెల్ఫీ పాయింట్



**ప్రజాపక్షం/భద్రాచలం :** గోదావరి తీరంలో భక్తులకు సెల్ఫీలు తీసుకునే విధంగా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పాయింట్ వద్ద ఏర్పాటు చేసే వాల్‌కు గిరిజన సాంప్రదాయ చిత్రాలు, భక్తి భావం ఉట్టిపడే చిత్రాలు, విద్యుత్ దీపాలతో సిద్ధం చేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఇక్కడ సెల్ఫీలు తీసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. గోదావరి తీరంలో వినూత్న శోభను తీసుకొచ్చేందుకు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ నేతృత్వంలో పనులు సాగుతున్నాయి.

## 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నవయుగ ఫ్లెక్స్, స్టూడియో



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో ఏర్పాటు చేసిన నవయుగ ఫ్లెక్స్ అండ్ స్టూడియో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవయుగ ఫ్లెక్స్‌లో కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏపూరి రాజారావు మాట్లాడుతూ 25 సంవత్సరాలు నవయుగ ఫ్లెక్స్‌ను ఆదరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అదే ఉత్సాహంతో మా నవయుగ ఫ్లెక్స్ అండ్ స్టూడియో అభివృద్ధికి మరింత చేయూతను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లెక్స్ నిర్వాహకులు రేచర్ల నాగరాజు, పులి కృష్ణార్జున్‌రావువ, శేషగిరి, వెన్నపూస వీరారెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తరామదాసు జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** భక్తరామదాసు జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలని సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక రామదాసు మందిరంలో జరిగే ఉత్సవాలలో ప్రవేట్ వ్యక్తుల ప్రమేయం ను నివారించాలని సూచించారు. ఉత్సవాల పేరుతో చందాలు వసూలు చేయటం సరికాదని అన్నారు. మందిరంను ప్రభుత్వం దత్తత తీసుకున్న తరువాత కూడ ప్రవేట్ వ్యక్తులు కార్యక్రమాలు నిర్వహించటం సబబు కాదని పేర్కొన్నారు. నూతన ఆడిటోరియంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆడిటోరియం కు చుట్టూ ప్రహరీ ని వెంటనే నిర్మించాలని కోరారు. రామదాసు చిత్రాలు వంకర టింకరగా వేసినట్లు ఆరోపించారు. కావునా చిత్రాలు మంచి కళాకారులతో వేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వెలుగులోకి వచ్చిన భక్తరామదాసు తొలి విగ్రహం ను మందిరంలో ప్రతిష్టించాలని కోరారు. మందిరంలో పిచ్చి మొక్కలు లేకుండా పారిశుధ్ధ్య పనులు చేయించాలని కోరారు.

## హోంగార్డుకు సన్మానం



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డును పోలీసు కమిషనర్ సునిల్‌దత్ పూలమాలలు, శాలువాతో సన్మానించారు. గురువారం స్థానిక పోలీసు కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ విభాగాల్లో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన హోంగార్డు బి.వెంకన్నను ఆయన సత్కరించి మాట్లాడారు. బాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీసు శాఖకు ఎనలేని సేవలందించి అధికారుల మన్ననలు పొందాడని వెంకన్నను కొనియాడారు. విధి నిర్వహణలో అతనికి సహకరించి తోట్పాటును అందించిన కుటుంబ సభ్యులను అభినందించారు. శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సిపి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి సునిల్ సింగ్, హోంగార్డు ఆర్ఐ సురేష్, జిల్లా హోంగార్డు సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## డివెడర్ పగులగొట్టిన వారిపై చర్యలు

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురు సమీపంలో ఉన్న డివైడర్‌ను పగొలగొట్టారు. ఎందుకు పగులగొట్టారు అనే దానిపై మున్సిపాల్ అధికారులు ఆర్‌అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణును వివరణ అడుగగా డివైడర్ పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని మరల పగులగొట్టిన డివైడర్ మరమ్మత్తులు చేపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఒక విజ్ఞప్తి కూడా చేశారు. డివైడర్‌ను ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరికి వారే ఇష్టానుసారంగా పగులగొడితే చట్టపరంగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి కేసులు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.